నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం | 11 సెప్టెంబర్ 2024 | పేజీలు 8


## వరద బాధితులకు అండగా నిలిచిన సర్వేపల్లి కంపెనీలు

### సాయమందించిన దాతలకు కృతజ్ఞతలు : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వరదలతో రాష్ట్రంలో భారీ నష్టం సంభవించింది.. అన్ని వర్గాల ప్రజలు బాధితులుగా మిగిలారు. ఇలాంటి సందర్భంలో బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం శుభపరిణామం. జెమిని ఎడిబుల్ ఆయిల్ కంపెనీ రూ.2కోట్లు, సెంబ్ కార్ప్ (ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ) కంపెనీ రూ.50 లక్షలు, మిగిలిన పామాయిల్ కంపెనీలన్నీ కలిపి మరో రూ.47 లక్షలు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల బాధలు, -మిగతా 2లో

మద్దతు ధరకు తక్కువ కాకుండా.. ధాన్యాన్ని విక్రయించేలా

## అన్ని చర్యలు చేపట్టాం

### జిల్లా కలెక్టర్ ఆనంద్




ధాన్యం కొనుగోళ్లలో రైతులు నష్టపోకుండా, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు తక్కువ కాకుండా ధాన్యాన్ని విక్రయించుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు.

*- నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :* 2 లో

సంక్షేమ పథకాలకు బ్యాంకు రుణాలు

## మంజూరు చేయాలి

బ్యాంకర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



3 లో

## క్యాన్సర్ రహిత కోవూరే.. నా లక్ష్యం

- ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ నయం అవుతుంది
- ఇందుకూరుపేటలో మొదలైన పింక్ బస్ సేవలు
- పింక్ బస్ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు సద్వినియోగం చేసుకోండి
- క్యాన్సర్ ప్రాణాంతకం కాదు.
- ప్రతి రోజు వంద మందికి క్యాన్సర్ స్క్రీనింగ్
- కోవూరు నియోజకవర్గంలో 45 రోజుల పాటు పింక్ బస్ సేవలు
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**విడవలూరు, మేజర్‌న్యూస్ :** క్యాన్సర్ రహిత కోవూరు తన లక్ష్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇందుకూరు పేటలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించే పింక్ బస్ సేవలను ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనను ఆడపడుచులా ఆదరించి కోవూరు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించిన అక్క చెల్లెళ్ళు, అన్న తమ్ముళ్ల రుణం తీర్చుకోవడం కోసమే ప్రజాహిత కార్యక్రమం తలపెట్టినట్టు తెలిపారు. క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి అయినప్పటికీ ప్రాథమిక దశలో గుర్తిస్తే 90 శాతం వరకు నయమయ్యే అవకాశముందన్నారు. క్యాన్సర్ రహిత కోవూరు నియోజకవర్గంగా మార్చాలన్న నా లక్ష్య సాధనలో అడుగడుగునా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రోత్సాహం ఉందన్నారు. కోవూరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పింక్ బస్ 5 రోజులపాటు ఉంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లకు తిరుపతి స్విమ్స్‌కు చెందిన ఆంకాలజిస్టుల ద్వారా క్యాన్సర్ వ్యాధి ప్రాథమిక లక్షణాలు గుర్తించే ప్రక్రియకు సంబంధించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో దాదాపు 45 రోజులు ఈ పింక్ బస్ సేవలందిస్తుందన్నారు. క్యాన్సర్ టెస్టులు చేయించుకోవడానికి భయపడనక్కర్లేదని 35 ఏళ్లు పైబడిన ప్రతి మహిళ క్యాన్సర్ స్క్రీనింగ్ -మిగతా 2లో

ఎంత కష్టమైనా ఇష్టంతో పని చేయండి

బాధితులను ఆదుకోవడంలో..

## కీలక పాత్ర పోషించండి !

- బాధితులందరికీ సత్వరమే సహాయం అందాలి
- వరద బాధితుల నివేదిక యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేయండి
- సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వీఆర్‌ఓలు,
- ఆర్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సారథ్యంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వరద బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన సచివాలయ సిబ్బంది -మిగతా 2లో

## ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తాం : కలెక్టర్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ సబర్మతి ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం ఇందుకూరుపేట మండలం పల్లిపాడులోని గాంధీ ఆశ్రమాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆశ్రమానికి తొలిసారిగా విచ్చేసిన కలెక్టర్ ఆనంద్‌కు ఆశ్రమ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోశాల, అతిథిగృహాన్ని పరిశీలించారు. గాంధీ ఫొటోఎగ్జిబిషన్ కేంద్రాన్ని పరిశీలించి, గాంధీజికి ఆశ్రమానికి ఉన్న అనుబంధాన్ని తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సబర్మతి -మిగతా 2లో



వరద బాధితులకు

## ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ ఆర్థిక సాయం

సీఎం సహాయ నిధికి రూ.50 లక్షలు విరాళం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** విద్యుత్తు ఉత్పత్తి రంగంలో పేరు గడించిన స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారుల్లో ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ విజయవాడ వరద బాధితులకు సాయం చేసింది. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రాజెక్టు వైపు నుండి వరద బాధితులకు సహకారం అందించే ప్రక్రియలో రూ.50 లక్షల ఆర్థిక సహకారాన్ని చెక్కు రూపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందించారు. వరద బాధితులకు -మిగతా 2లో

### మద్దతు ధరకు తక్కువ కాకుండా

# ధాన్యాన్ని విక్రయించేలా అన్ని చర్యలు చేపట్టాం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ధాన్యం కొనుగోళ్లలో రైతులు నష్టపోకుండా, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు తక్కువ కాకుండా ధాన్యాన్ని విక్రయించుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో రైతులు, ధాన్యం ట్రేడర్లు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బయట రాష్ట్రాల వారు జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో స్థానికంగా ఉన్నటువంటి ట్రేడర్లు కుమ్మక్కై ఇతర రాష్ట్రాల ట్రేడర్లను రానీయకుండా చేసి, ధర పతనానికి కారణమైతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువ ధర పలికిన ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు. ధాన్యం కొనుగోలు విషయమై ధర గురించి ప్రతిరోజు పర్యవేక్షణ ఉంటుందన్నారు. రాబోయే వారంరోజుల్లో జిల్లాలో వర్షపాతం నమోదయ్యే అవకాశం లేదని వాతావరణ శాఖ తెలిపినందున రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, మార్కెటింగ్ శాఖ ఏడీ అనిత, రైతు సంఘాల నాయకులు ట్రేడర్లు పాల్గొన్నారు.

## దండువారి వీధిలో అన్నదానం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నగరంలోని 44 డివిజన్ దండువారివీధి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం స్థానిక కార్పొరేటర్ నీలి రాఘవరావు ప్రత్యేక పూజలు చేసి తదుపరి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి ఉపయోగకర్తగా రాఘవరావు వ్యవహరించారు. కార్యక్రమంలో మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్‌లో అన్నదానం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బాలాజీ నగర్ మెయిన్ రోడ్‌లో వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం 12.30లకు అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో బీజేపీ సురేంద్ర రెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ ఆనంద్



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. మంగళవారం ఉదయం ఇందుకూరుపేట మండలం కొత్తూరు ఎస్టి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులకు అందిస్తున్న గుడ్లు, బాలామృతం, చిక్కీలు, కర్జూరం మొదలైన ఆహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చిన్నారులందరూ ప్రతిరోజూ నూరుశాతం కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. పిల్లల ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా, ప్రతిఒక్క చిన్నారి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకునేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో రాజ్యలక్ష్మి, టీచర్ పద్మలత, సూపర్‌వైజర్ లలితాంబ తదితరులున్నారు.

# క్యాన్సర్ రహిత కోవూరే.. నా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

చేయించుకోవాలని కోరారు. గ్రామాలలో మహిళలకు క్యాన్సర్ పరిక్షలకు సంబంధించి చేపట్టే అవగాహన కార్యక్రమాలలో టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లకు సహకరించాలని కోరారు. అనంతరం తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ వైస్ చైర్మన్ ఆర్‌వి కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో గుండెజబ్బుల తరువాత క్యాన్సర్ రెండో ప్రాణాంతక వ్యాధిగా మారిందన్నారు. ప్రాథమిక దశలో గుర్తించకపోవడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ నయమయ్యే అవకాశం ఉందన్నారు. పెద్ద పెద్ద పట్టణాలకే పరిమితమైన ఖరీదైన క్యాన్సర్ స్క్రీనింగ్స్‌ను కనీస వైద్య సదుపాయాలు లేని గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న వీపీఆర్ ఫౌండేషన్ నిర్వాహకులైన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను స్విమ్స్ వైస్ చైర్మన్ ఆర్‌వి కుమార్ అభినందించారు. ప్రాథమిక దశలో క్యాన్సర్ ఉన్నట్టు నిర్ధారణ అయితే అనంతర వైద్య సేవలు తాము తిరుపతిలోని స్విమ్స్‌లో ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం కల్పిస్తున్న వేమిరెడ్డి దంపతులను జిల్లా కలెక్టర్ ఆనంద్ అభినందించారు. గ్రామీణ ప్రాంతాలలో వీపీఆర్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను కొనియాడారు. క్యాన్సర్ స్క్రీనింగ్స్‌కు సంబంధించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ల పింక్ బస్ సిబ్బందితో సహకరించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మహిళలు ఎటువంటి సంకోచం లేకుండా క్యాన్సర్ స్క్రీనింగ్స్ చేయించుకునేందుకు ముందుకు రావాలని కోరారు.

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తనయులు ప్రముఖ రేడియాలజిస్ట్ అర్జున్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పింక్ బస్ లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేయల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్‌లకు సంబంధించిన ఫ్రీ స్క్రీనింగ్ సదుపాయాలను ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఎక్కువ మంది బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడుతున్న కారణంగా 45 ఏళ్ల పైబడ్డ మహిళలు తప్పని సరిగా మోమోగ్రఫీ అనే పరీక్ష చేయించుకోవాలనే నిబంధన పెట్టిన కారణంగా పాశ్చత్య దేశాలలో



క్యాన్సర్‌ను అదుపు చేయగలిగారన్నారు. క్యాన్సర్ డెత్స్ విషయంలో గర్భాశయ క్యాన్సర్ రెండో స్థానంలో ఉందన్నారు. పాశ్చాత్య దేశాల మాదిరిగా 20 నుంచి 30 ఏళ్ళ వయసున్న మహిళలకు మూడేళ్లకోసారి 30 నుంచి 65 ఏళ్ళ వయసున్న వారికి మూడు నుంచి ఐదేళ్లకోసారి క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తే క్యాన్సర్ వ్యాధిని సమూలంగా రూపు మాపవచ్చన్నారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజలలో అవగాహన పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ పెంచలయ్య, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, వీరేంద్ర చౌదరి, బత్తుల హరికృష్ణ, వేగూరు సర్పంచ్ అమరావతి, కైలాసం ఆదిశేషయ్య, జనసేన నాయకులు గుడి హరికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా నిలిచిన సర్వేపల్లి కంపెనీలు



(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి పడుతున్న కష్టాన్ని చూసి ముందుకొచ్చి సాయమందించిన అన్ని కంపెనీల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి విపత్తు గతంలో ఎప్పుడూ సంభవించలేదన్నారు. రూ.6800 కోట్లకు పైగా నష్టం సంభవించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఉదారంగా నిధులిచ్చి ఆదుకుంటుందని ఆశిస్తున్నామన్నారు. దేశ నలుమూలల నుంచి దాతలు ముందుకొచ్చి బాధితులకు అండగా నిలవాలని కోరారు. గన్నవరం విమానాశ్రయంలో దిగే సమయంలో ఏరియల్ వ్యూలో చూసినప్పుడు వరద మిగిల్చిన నష్టం చాలా బాధ కలిగించదని జెమిని ఎడిబుల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి చంద్రశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు.. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరిక మేరకు తమకు చేతనైన సాయం చేస్తున్నామని, ఈ విపత్కర పరిస్థితుల్లో ఎంత సాయం చేసినా తక్కువేనని కంపెనీ ప్రతినిధి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎంత కష్టమైనా ఇష్టంతో పని చేయండి

(మొదటి పేజీ తరువాయి)

వలంటీర్లు, వీఆర్వో, ఆర్ఐలతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయవాడలోని 7వ డివిజన్ సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. బాధితులందరికీ సహాయం అందాలన్నారు. ఏ ఒక్కరూ మిస్ కాకుండా నివేదికలు తయారు చేయాలని తెలియజేశారు. ఒక్కో కుటుంబంలో ఎంత మంది ఉన్నారు, వారి ఆర్థిక పరిస్థితి జరిగిన నష్టం తదితర అంశాలపై నివేదికల తయారు చేయాలని స్థానిక అధికారులతో కలిసి సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలను ఆదుకునేందుకు వేగవంతంగా ముందుకు వస్తుందని, అదే స్పీడ్‌లో మీరు కూడా పనిచేయాలని తెలియజేశారు. కష్టమైనా ఇష్టంతో పని చేసి బాధితులను ఆదుకోవడంలో మీరు కూడా ప్రముఖ పాత్ర పోషించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం టీడీపీ ప్రధాన కార్యాలయం ప్రతినిధులు మాలేపాటి చైతన్య, ఐసీడీఎస్ సెక్రటరీ సూర్యకుమారి, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ పడమటి సతీష్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పెనుగొండ శ్రీనివాస్, రోశయ్య, ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ దోమకొండ రవికుమార్, మాజీ కార్పొరేటర్ దోమకొండ రత్నాకర్, జనరల్ సెక్రెటరీ వేపాకుల శ్రీనివాస్, మహిళా ప్రెసిడెంట్ కోటా శివలక్ష్మి, టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఆర్థిక సాయం

(మొదటి పేజీ తరువాయి)

సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపు ఇవ్వగా.. కార్పొరేట్ దిగ్గజం ముందుకు వచ్చి ఈ సాయం చేసింది. వరద బాధితుల జీవితాల్లో వెలుగు నింపాలని వారి జీవితాలు అభివృద్ధి కావాలని ఆకాంక్షిస్తూ.. ఈ నిధులు అందజేశామని సంస్థ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. విజయవాడ సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విరాళం చెక్కును అందజేశారు. సంస్థ ప్రతినిధులు అడ్మిన్ హెడ్ బ్రిగేడియర్ జివిఎన్ రఘురామ్, సిఎస్ఆర్ హెడ్ ఆల్బర్ట్ డేవిడ్ పీటర్ కలసి సీఎం క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో సీఎంకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాజెక్ట్ యాజమాన్యాన్ని అభినందించారు. కంపెనీ సీఈఓ రాఘవ్ త్రివేది మాట్లాడుతూ.. విజయవాడలో వరదలు రావడం చాలా బాధాకరమని, విధ్వంసానికి తాము విచారం వ్యక్తం చేస్తున్నామన్నారు. వరద బాధితుల జీవితాలు మరల అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తాం : కలెక్టర్



(మొదటి పేజీ తరువాయి)

ఆశ్రమాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఆశ్రమంలో కలెక్టర్‌ను కలిసిన రైతులు వరదల సమయంలో ఆశ్రమానికి రక్షణగా పెన్నానది ఒడ్డున రిటైనింగ్ వాల్ లేదా రాళ్లతో కట్టలు నిర్మించాలని కోరారు. అలాగే పొర్లుకట్ల నుంచి ఆశ్రమానికి రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా.. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వెంట గాంధీ ఆశ్రమ కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఉన్నారు.

# సంక్షేమ పథకాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి

**బ్యాంకర్లను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమితి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. పరిశ్రమల శాఖ ద్వారా ఏర్పాటు చేసిన క్లస్టర్లకు బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో పీఎంఈజీపీ పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రైవేట్ సెక్టార్ బ్యాంకులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి బ్యాంకు రుణాలు మంజూరు చేయడం లేదన్నారు. ప్రైవేట్ సెక్టార్ బ్యాంకు ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో నెలాఖరులోగా కౌలు రైతులకు లోన్ క్రెడిట్ కార్డ్స్ మంజూరు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఉద్యాన వన, మత్స్య, పశుసంవర్ధక రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్స్ పంపిణీ చేయాలని ఆయన చెప్పా రు. జిల్లాలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు 2 లక్షల వరకు బ్యాంక్ రుణాలు మంజూరు చేయా లని ఆదేశించారు. సమావేశంలో ఎల్‌డీఎం ప్రదీప్ కుమార్, రిజర్వ్ బ్యాంకు ఏజీఎం హనుమ కుమారి, నాబార్డ్ డీడీఎం బాబు, వ్యవసాయశాఖ జేడీ సత్యవాణి, పశుసంవర్ధక శాఖ జేడీ కోటేశ్వ రరావు, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, చేనేత ఏడీ వరప్రసాద్, ఎస్‌బీఐ ప్రతినిధి శ్రీనివాసరా వు, ఏపీజీబీ బ్యాంక్ ప్రతినిధి మోహన్‌రెడ్డి, కెనరా బ్యాంక్ ప్రతినిధి రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

# చెత్త సంపద కేంద్రాలు సిద్ధం చేయండి : డీపీఓ సుస్మితా రెడ్డి



**మనుబోలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని 517 చెత్త సంపద కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన పున:వినియోగానికి సిద్ధం చేస్తున్నట్లు డీపీవో సుస్మితా రెడ్డి తెలిపారు. మంగళవారం మనుబోలు పంచాయతీ కార్యాలయంలో రికార్డు లు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఆమె చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో 722 పంచాయతీలు ఉండగా, వాటిలో 517 గ్రామాల్లోనే ఈ కేంద్రాలు ఉన్నాయన్నారు. 486 మాత్రమే సక్రమంగా ఉన్నాయన్నారు. వీటిని గాంధీ జయంతి నాటికి సిద్ధం చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాం లో వీటిని వినియోగించలేదన్నారు. కూటమి ప్రభుత్వం వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే హరిత రాయ బారులతో తడి, పొడి చెత్త సేకరణ, కేంద్రాలకు, తరలింపు, వానపాము ఎరువులుగా మార్చే ప్రక్రియను తిరిగి ప్రారంభిస్తున్నామన్నారు. తద్వారా జిల్లాలో పారిశుద్ధ్యం మెరుగుపడటంతో పాటు రైతులకు ఎరువు లభిస్తుం దన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి చెంచు ప్రసాద్, ఏవో రవికుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఏక్తా యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**నెల్లూరు బారకాస్, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలతో వాతావర ణంలో మార్పుల కారణంగా ప్రజలు అనేక రకాల వ్యాధులతో ఇబ్బందు లు పడుతున్న నేపథ్యంలో నెల్లూరు జిల్లా ఏక్తా యాంటీ కరప్షన్ సంస్థ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా సమస్యను ఏక్తా యాంటీ కరప్షన్ సంస్థ ఆల్ ఇండియా చీఫ్ జనరల్ సెక్రటరీ కే అబ్దుల్ రెహమాన్ దృష్టికి తీసుకుపోగా, వారి సూచనల మేరకు నెల్లూరు పొదలకూరు రోడ్ నేతాజీ నగర్లోని ఏక్తా యాంటీ కరప్షన్ కార్యాలయంలో మన హాస్పిటల్ డాక్టర్ సుధాకర్ ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ.. వాతావరణంలో కలిగి న మార్పుల కారణంగా ప్రజలు అనేక రకాల వ్యాధులతో బాధపడు తుండడంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఏక్తా యాంటీ కరప్షన్ ఆధ్వ ర్యంలో దాదాపు 300 మందికి ఉచితంగా మెడికల్ చెకప్ చేసి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. పిలిచిన వెంటనే స్పందించి తమ విలువైన సమయాన్ని కేటాయించిన డాక్టర్ సుధాకర్, వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. మన హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ సుధాకర్ మాట్లాడు తూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల నుంచి రక్షణ పొందవచ్చన్నారు. ప్రజలందరికి అందుబాటులో 50 రూపాయల ఓపితో మెరుగైన వైద్యం అందించబడుతుందన్నారు. కార్యక్రమంలో 33వ డివి జన్ మాజీ కార్పొరేట్ మన్నెం పెంచలయ్య నాయుడు, ఏక్తా యాంటీ కరప్ష న్ సభ్యులు షేక్ ఖాదర్ వలి, కసుమూరు బాషా, జి.మోహన్, ఖాదర్ మస్తాన్ (చోటే బాబు), సయ్యద్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్నదానాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వినాయకస్వామి మండపాల వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని చంద్రపడియ, తోగటపాళెం, కొత్తూరు, నడిమూరు, పాతూరు వినాయక నగర్ తదితర చోట్ల విగ్రహాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల ఉట్టి కొట్టే కార్యక్ర మాన్ని యువతీ యువకులు ఉత్సాహంగా చేశారు.

## గ్రామస్తుల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్‌కు శ్రీకారం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** క్రిష్ణపాడు గ్రామంలో గ్రామ స్తుల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ పనులు స్థానిక నాయకులు ప్రారంభించారు. శ్రీకృష్ణ ఆశ్రమం దగ్గర ఉన్న స్థలాన్ని ముచ్చాల వెంకటేశ్వర్లు రెడ్డి ఆర్‌ఓ ప్లాంట్‌కు అందజేశారు. ఆ స్థలంను అందజేసినందుకు వెంకటేశ్వర్లు రెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఆ స్థలంలో జేసీబీ సహాయంతో స్థానిక నాయకులు పిచ్చి మొక్కలను, ముళ్ళ చెట్లను తొలగించి శుభ్రం చేశారు. ద్రోణాదుల పెంచల్ రెడ్డి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డాకా గోపాల్ రెడ్డి, వాసుపల్లి పద్మనాభరెడ్డి, వాసుపల్లి భాస్కర్ రెడ్డి, పాలవల్లి విజయభాస్కర్ రెడ్డి, బడే రామి రెడ్డి, వాకా వెంకటేశ్వర్లు రెడ్డి, ద్రోణాదుల మాలకొండ రెడ్డి, పెయింటర్ శ్రీనివాసరెడ్డి, శ్రీకృష్ణ ఆశ్రమ దైవ కార్య నిర్వాహకులు ద్రోణాదుల పెంచల్ రెడ్డి, డాకా శ్రీనివాస్ రెడ్డి, పాలవల్లి శ్రీనివాసులురెడ్డి, చిన్నిగా మధు, బడే వీరాస్వామిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా గణనాధుని నిమజ్జనం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** గణేష్ శుభయాత్రతో జలదంకి మండలం క్రిష్ణాపాడు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఊరంతా నిమజ్జనోత్సవ సందడి నెలకొంది. స్థానికంగా భక్తులు, గ్రామ పెద్దలు యువకులు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనడంతో మంగళవారం గణనాధుని నిమజ్జన కార్యక్రమంలో సందడి వాతావరణ నెలకొంది. గణేశు డి శోభాయాత్రలో క్రిష్ణపాడు యూత్ సభ్యులు, ఉత్సవ కమిటీ సమితి సభ్యులతో పాటు గ్రామ యువకులు నృత్యం చేస్తూ స్థానికులకు ఉత్సాహపరిచారు. సోమవారం రాత్రి గ్రామంలోని గణనాధుని ప్రతిమ ఊరేగింపులో పాల్గొనడంతో పిల్లలు పెద్దగా కేరింతలతో ఉత్సాహంతో గ్రామ ప్రజలందరినీ ఆకట్టుకున్నాయి. వాసుపల్లి భాస్కర్ రెడ్డి సొంత ఖర్చులతో గణేషుని విగ్రహాన్ని ఏర్పాటుచేయడం చాలా ఆనందంగా ఉందని క్రిష్ణపాడు యూత్ సభ్యులు తెలిపారు. గ్రామస్తులతో కలిసి మూడు ట్రాక్టర్లతో గణేషుని నిమజ్జనం తుమ్మలపెంట లోని కొత్తసత్రం సముద్ర తీరంలో శోభాయాత్ర నిమజ్జనంతో పూర్తి చేశారు. నిమజ్జనానికి వెళ్లిన గ్రామస్తులకు పులిహోర, దద్దోజనం నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డాకా గోపాల్‌రెడ్డి, వాసుపల్లి పద్మనాభరెడ్డి, వాసుపల్లి భాస్కర్ రెడ్డి, పాలవల్లి విజయభాస్కర్ రెడ్డి, బడే రామిరెడ్డి, వాకా వెంకటేశ్వర్లు రెడ్డి, శ్రీకృష్ణ ఆశ్రమ దైవ కార్య నిర్వాహకులు ద్రోణాదుల పెంచల్ రెడ్డి, క్రిష్ణపాడు యూత్ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నారాయణరెడ్డిపేటలో రచ్చ రచ్చ

- మద్యం మత్తులో వీరంగం చేసిన యువకులు
- స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేసిన స్థానికులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని నారాయణ రెడ్డిపేటలో సోమవారం అర్ధరాత్రి వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా విగ్రహ ఊరేగింపు కార్యక్ర మంలో జన సమూహం ఉన్న ప్రదేశంలో ఆటోలో మద్యం సేవించి స్థానికులపై మద్యం మత్తులో దౌర్జన్యం చేయడంతో స్థానికులు ఆగ్రహించి అక్కడున్న వారిని స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. సోమవారం అర్ధరాత్రి జరగడంతో మంగళవారం మధ్యాహ్నం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై స్థానికులు పోలీసు వారిని విగ్రహ ఊరేగింపు సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

## వినాయక చవితి ఉత్సవ వేడుకల్లో
# కావలి శాసనసభ్యులు కావ్య

**కావలి మేజర్ న్యూస్ :** పట్టణంలో మానస థియేటర్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కలుగోల శాంభవి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల వినాయక విగ్రహం వద్ద కావాలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారు. ఎమ్మెల్యేకు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్ల కుటుంబ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ఘన స్వాగతాన్ని పలికారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో శాసనసభ్యులు కావ్య మాట్లాడుతూ, వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణనాథుని ప్రాంగణం మహాద్భుతంగా ఉందని దైవత్వం ఉట్టిపడేలా ఉందని తెలిపారు. అనంతరం ముసునూరు, ఆటోనగర్, బాలకృష్ణనగర్, ఇస్లాంపేట ,గాయత్రి నగర్ ,కొత్త బజార్ విష్ణాలయం ప్రాంతాల్లో గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి ఉత్సవ వేడుకల్లో శాసనసభ్యులు కావ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాట్యంలో ప్రతిభ



కనబరిచిన కళాకారులకు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరువీధిప్రసాద్,ఐ టిడిపి అధ్యక్షులు భీమవరం బాలాజీ వార్డ్ ఇంచార్జ్ మాలాద్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పౌష్టిక ఆహారంతో బాలి బాలింతలకు ఆరోగ్యం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. కృపమ్మ.

**కావలి మేజర్ న్యూస్:** జాతీయ పౌష్టికాహార మాసోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సిరిపురం పంచాయతీ నారాయణపురం లోని అంగన్వాడి కేంద్రంలో జాతీయ పౌష్టికాహార మాసోస్తవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఎం.కృపమ్మ హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రక్తహీనత వలన వచ్చే వ్యాధులు గురించి వాటి నివారణ గురించి పౌష్టిక ఆహార ప్రాధాన్యత పై బాలింతలకు, గర్భవతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గర్భవతులు బాలింతలు చిన్నారులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తాజా రకమైన ఆకుకూరలు, కూరగాయలు తినాలని, అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పాలు ,కోడిగుడ్లు వంటి పౌష్టికాహారం రోజు తీసుకోవాలని అప్పుడే పోషణ లోపం లేకుండా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకొని లని ఆమె కోరారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సౌజన్య మాట్లాడుతూ, గర్భవతులు బాలింతలు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని జాగ్రత్త పై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. గర్భవతులకు బిపి షుగర్ టెస్ట్ లో నిర్వహించు, మరియు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి జి.లావణ్య, అంగన్వాడీ టీచర్లు లక్ష్మీరాణి ,కె. దొరసాని, ఏఎన్ఎంకే మారుతి, ఆశావర్కర్ సుప్రజా,బాలింతలు,గర్భవతులు పాల్గొన్నారు.

## ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి




**ఉదయగిరి మేజర్ న్యూస్.** : కొట్టాలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘంలో సభ్యులుగా ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని పర్సన్ ఇన్చార్జి పీ.శ్రీనివాసరెడ్డి, ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆర్.పోలయ్యలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో సభ్యులతో ప్రత్యేక మహాజనసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంఘంలో సొంత, కౌలు భూమి లేని. గత కొన్నేళ్లుగా ఏలాంటి లావాదేవీలు జరపని సభ్యులను తొలగించడం జరుగుతుం దన్నారు. సొసైటీలు కంప్యూటరీకరణలో భాగంగా సభ్యులు పోలం, బ్యాంకు పాసుపుస్తకం, ఆధార్కార్డు, ఫోటోలు, ఫోన్ నెంబర్ కార్యాలయంలో అందజేసి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. సభ్యునిగా ఉండి చనిపోయిన వారి సభ్యత్వాన్ని రద్దు చేయనున్నట్లు తెలిపారు. వాయిదాలు మీరిన బకాయిదారులపై చర్యలు తీసుకోవడం జరుగుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీసీ మల్లికార్జున. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**ఉదయగిరి మేజర్ న్యూస్ :** స్థానిక రేడియన్స్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 6-10వ తరగతి విద్యార్థులకు నైతికతయే నిజమైన స్వేచ్ఛ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సన, మహమ్మది, రెహనా, వసీమా. రుక్సాన, సాదియా, పర్వీన్, అమీరా తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో లొంగిపోయిన మేయర్ భర్త జయవర్ధన్
### 14 రోజుల్లో రిమాండ్

**నెల్లూరు క్రైం ( మేజర్ న్యూస్) :** కార్పొరేషన్ కమిషనర్ల ఫోర్జరీ కేసుల్లో ప్రధాన ముద్దాయిగా ఉన్న నగర మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ కోర్టులో లొంగిపోయారు. కోర్టు 14 రోజులు రిమాండ్ విధించడంతో అతని జైలుకు తరలించారు. గతంలో కార్పొరేషన్ కమిషనర్ల గా పనిచేసిన హరిత, వికాస్ మరమ్మత్ ల సంతకాలు ఫోర్జరీ చేసి భవనాల నిర్మాణాలకు సంబంధించిన మార్ట్ గేజ్ లు అక్రమంగా రిలీజ్ చేసినట్లు నాలుగు నెలల క్రితం ప్రస్తుత అధికారులు గుర్తించారు. అధికారుల ఫిర్యాదుతో దర్గామిట్ట పోలీసులు కేసు నమోదు చేసి నగర డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో హాలో అధికారులు, ఉద్యోగులను ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ కేసులో మేయర్ భర్త జయవర్ధన్ కూడా నిందితుడుగా ఉన్నారు. కేసు నమోదు అయినప్పటి నుండి జయవర్ధన్ పరార్ లో ఉన్నారు. అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోయింది. ముందస్తు బెయిల్ కోసం జయవర్ధన్ హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించిన ఫలితం లేకపోవడంతో మంగళవారం కోర్టులో లొంగిపోయాడు. అతననీ విచారించేందుకు దర్గా మిట్ట పోలీసులు కస్టడీ పిటిషన్ వేయనున్నట్లు తెలిసింది.

## నవధాన్యాలతో భూసారం సస్యశ్యామలం
### నరుకూరు రైతు సేవా కేంద్రంలో ఏడీఏ రాజకుమార్ సూచన

**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :** పచ్చ రొట్టె స్థానంలో ప్రత్యామ్నాయంగా వ్యవసాయ శాఖ సూచించిన "నవధాన్యాలు"ఉపయోగించడం ద్వారా భూసారం పెరిగి ఆయా పంటలు సమృద్ధిగా పండి రైతాంగానికి ఆదాయం చేకూరుతాయని ఏ డి ఏ రాజకుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని నరుకూరు రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి శిరీషా రాణితో కలిసి రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవధాన్యాలలో పెసర, పిల్లి పెసర, జీలగ జనుము, మొక్కజొన్న జొన్న, ఆముదం, ఉలవలు, అలసందులు కలిసిన ఉప పోషకాలు ఉంటాయని తెలిపారు. ఆయా పంటలకు 45 రోజులు ముందు నవ ధాన్యాలతో భూమిని సిద్ధం చేసుకుని ఆయా పంటలు వేసుకోవాలని కోరారు. నవధాన్యాల 10 కేజీల బస్తా రూ 1000 సబ్సిడీ ద్వారా రూ 200 కు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు నవధాన్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందుకూరుపేటకు 800 బస్తాలు తోటపల్లి గూడూరు 111 ముత్తుకూరుకు 300 బస్తాలు కేటాయించినట్లు ఏడీఏ తెలిపారు రైతులకు 10 కేజీల ప్యాకెట్లను అందజేశారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి శిరీష రాణి వి ఏ ఏ నిరీష మాజీ ఎంపీటీసీ పాకం వెంకయ్య రైతులు అన్నం దశరశరామయ్య మారుబోయిన లక్ష్మీనారాయణ పోతు పెంచలయ్య ఎంపులూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలలో మాతోత్సవాలు

**బోగోలు మేజర్:** బోగోలు మండలం జెపి గూడూరు అంగన్వాడి కేంద్రం నందు మంగళవారం పోషణ మాతోత్సవాల కార్యక్రమం నిర్వహించారు అంగన్వాడి సిబ్బంది. ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ సౌజన్య మాట్లాడుతూ తల్లులు, పిల్లలు బలవర్ధకమైన ఆహారాన్ని సమపాలలో తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డలకు శ్రేయస్కరమని ఆకుకూరల ద్వారా, చిరుధాన్యాల ద్వారా పోషకాహారాల లోపాన్ని తగ్గించవచ్చని గర్భవతులు ఆరోగ్యకరమైన బిడ్డలకు జన్మనివచ్చునని అంగన్వాడీ కేంద్రంలో అందించే అనుబంధ పోషకాహారాన్ని తప్పకుండా బాలింత తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కే కోటేశ్వరి, సుప్రజ, మహిళా పోలీస్, ఆశా వర్కర్స్, అంగన్వాడి కార్యకర్తలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవడం
# తల్లి బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరం



**అనుమ సముద్రంపేట మేజర్ న్యూస్ :** పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఏఎస్పేట మండల ఎంపీపీ బి పద్మజా రెడ్డి ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపిఓ సునీలత తెలిపారు మంగళవారం మండలంలోని ఏఎస్ పేట సెక్టార్ పరిధిలో ఉన్న శ్రీ కొలను గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో పౌష్టికాహార మహాసయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ బి పద్మజా రెడ్డి ఐసిడిఎస్ సిడిపిఓ సునీలత పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తహీనతను తగ్గించడానికి తీసుకోవాల్సిన పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు తక్కువ ఖర్చుతో అధిక పౌష్టిక విలువలు ఉన్న ఆహారాన్ని తయారు చేసుకోవచ్చని తెలిపారు రాగులు సజ్జలు జొన్నలు వంటి చిరుధాన్యాలు ఐరన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదిలక్ష్మి ఎంపీటీసీ సభ్యురాలు జయమ్మ ఏఎస్ పేట మండల ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి విజయలక్ష్మి కస్తూరి అంగన్వాడి కార్యకర్తలు ఎన్ విజయమ్మ ఎం సరస్వతి ఎల్ ప్రభు కుమారి శ్రీదేవి ఏఎన్ఎం ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కావలి రూరల్ మండలంలో జరిగిన వినాయక చవితి ఉత్సవాలలో శాసనసభ్యులు కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలంలోని అనేమడుగు పంచాయతీలో కట్టకింద పాలెం, ఆనేమడుగు, మొండిదిన్నెపాలెం గ్రామాలలో మహాగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి ఉత్సవ వేడుకల్లో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న నాయకులు తుళ్లూరుసురేష్, గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వినాయక చవితి సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని, గణపతిని దర్శించుకున్నారు. అనంతరం కావలి రూరల్ మండలం సర్వేపాలెం లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి వేడుకల్లో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు.విష్ణు తేజరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కావ్య పాల్గొని, స్వామివారిని దర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఆర్ఎస్ఆర్‌కు భారత్ ఆర్మీ జవాన్లు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను భారత ఆర్మీ విజిట్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయిన సందర్భంగా భారత ఆర్మీ 60 మందితో చియాచిన్ నుండి ఇందిరాపాట్ (అండమాన్ నికోబార్ దీవులు) వరకు సైకిల్ ర్యాలీతో 5500 కిలోమీటర్లు చేస్తున్న సందర్భంగా మధ్యలో ఆర్ఎస్ఆర్ కళాశాలను విజిట్ చేసి బీటెక్ విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయినట్లు వారు తెలిపారు. ఈ సైక్లింగ్ ర్యాలీకి మేయర్ అభినవ్ రావత్, మేజర్ అభిజిత్ సింగ్‌ల పర్యవేక్షణలో జరిగిందని తెలిపారు. ఈ ఇంట్రాక్ట్ సెషన్లో మేయర్ అభినవ్ రావత్ మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇండియన్ ఆర్మీలో మూడు రకాలుగా గొప్ప ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఒకటి ఎలక్ట్రానిక్స్ విద్యార్థిని విద్యార్థులకు సిగ్నల్ సిస్టం లోను ఎలక్ట్రికల్, మెకానికల్ విద్యార్థిని విద్యార్థులకు అన్ని వాహనాలు, వెపన్స మెయింటె నెన్స్‌లోనూ ఇతర విద్యార్థులకు ఇతర అన్ని రంగాలలో అద్భుతమైన అవకాశాలు ఉంటా యని వారు తెలిపారు. తదితరులు మాట్లాడుతూ.. ఇండియా ఆర్మీ అంటే ప్రాంతాలు కాదు రాష్ట్రాలు కాదు మనమంతా భారతీయులమని నినాదంతో జీవించి ఉంటూ ఉంటామని మీరు కూడా అలాగే ఉంటారని విద్యార్థినీ విద్యార్థుల దగ్గర ప్రామిస్ కూడా తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాలు అధిపతులు బీటెక్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం లక్ష విరాళం అందజేసిన బచ్చు వీరాస్వామి



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వీర రాఘవ ఫెర్టిలైజర్స్ అండ్ అధినేత బొచ్చు వీరాస్వామి మరియు వారి కుటుంబ సభ్యులు కావలి రెడ్ క్రాస్ కు విజయవాడ వరద బాధితుల సహాయార్థం లక్ష రూపాయలు విరాళాన్ని అందించారు. ఆధ్వర్యంలో విజయవాడ వరదల ప్రమాదానికి గురైన సభ్యులకు అందజేయడానికి ఒక కుటుంబానికి 500 రూపాయలు విలువ చేసే చీర, జాకెట్టు, దుప్పటితో, కూడిన దుస్తుల కిట్టును కూడా సిద్ధం చేస్తున్నారు. 200 మందికి దుస్తుల కిట్లు కోసం వీరాస్వామి, వారి కుటుంబ సభ్యులు విరాళాన్ని అందించారు. ఆ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరితో పాటుపలువురు సభ్యులు యోగా సాధకులు రెడ్ క్రాస్‌కు విరాళాలని అందజేశారు. వారిలో నల్లూరు పద్మ 20కిట్లు కోసం పదివేల రూపాయలు, సోమి శెట్టి సుజనా 2000 గోరంట్ల శ్రీనివాసులు వెయ్యి రూపాయలు అందజేయగా, పలువురు రెడ్ క్రాస్ బాధ్యులు పదివేల రూపాయల చొప్పున విరాళాన్ని ప్రకటించడం జరిగిం

అంతేకాకుండా వరద బాధితుల సహాయార్థం కొరకు కావలి శాసనసభ్యులు కావ్యకృష్ణారెడ్డికి కూడా లక్ష రూపాయల విరాళాన్ని మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చెక్కును అందజేయడం జరిగింది.

### మాజీ మంత్రి కాకాణిని మించిన..

# దోపిడీ దారుడు మరొకడు లేడు..




## టీడీపీ నాయకులు ధ్వజం

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లిలో మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అంత, అవినీతిపరుడు మరొకడు లేడని టిడిపి మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలోనే సహజవనరుల దోపిడీ తోపాటు, ఇసుకకు కొరత చేశారని ఇప్పుడు ఆ బురద టిడిపికి పూయాలని చూస్తున్నారని అన్నారు.మాజీ మంత్రి కాకాణి నిద్రలేచింది మొదలు మీడియాలో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వం వచ్చి మూడు నెలలు కాకుండానే వందల కోట్లు ఇసుక దోపిడి చేశారని చెప్పడం సిగ్గు చేటన్నారు. కాకాణి అసలైన నిజాయితీ పరుడని పాపం అసలు అవినీతి, అక్రమాలకు పాల్పడలేదం టున్నారని పేర్కొన్నారు. 2019 నుంచి 2022 వరకు సూరాయపాళెంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగిందన్నారు. అక్రమ ఇసుక, మైనింగ్ ,వైట్ క్వార్ట్జ్, అసైన్డ్ భూముల దోపిడీకి ఆద్యుడు మాజీమంత్రి కాకాణేనన్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం అవినీతి, అక్రమాలు,కక్ష్య సాధింపులకు కేరాఫ్ గా మారిందని ధ్వజమెత్తారు. ఇటీవల మాజీ మంత్రి కాకాణి పొదలకూరు పోలీస్ స్టేషన్ వద్ద ఓ డ్రామా ఆడారన్నారు. రెవిన్యూ పోలీస్ అధికారులు వైసిపి నాయకుడి ఇంట్లో ఆభరణాలు తీసుకెళ్లినట్లు మొదట కేసు ఇచ్చారని, తీరా విచారణకు పిలిస్తే అలాంటిదేమీ జరగలేదని ఆభరణా లని ఉన్నాయ ని చెప్పారని, ఇలాంటి అబద్ధపు నాటకాలను కాకాణి దగ్గరుండి వైసిపి నాయకులు చేత ఆడిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, అక్కెం. సుధాకర్ రెడ్డి, బక్కయ్య నాయుడు ఆదాల సుగుణమ్మ, వెంపులూరు అరుణ,భాస్కర్ రెడ్డి, కలగట్లసందీపు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దేవరపాలెం గ్రామంలో అన్నదాన కార్యక్రమం

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్ ):** జిల్లా ఎన్.డి. సి. సి. బి మాజీ చైర్మన్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి, మాజీ నెల్లూరు రూరల్ జెడ్పిటిసి సభ్యులు హంస కుమార్ రెడ్డి, మరియు గ్రామ నాయకులు హరికృష్ణ రెడ్డి నెల్లూరు రూరల్ మండలంలోని దేవరపాలెం గ్రామపంచాయతీలో అంకమ్మ అరుగు నందు వినాయక చవితి సందర్భంగా మాజీ సర్పంచ్ మాలకొండయ్య ఆధ్వర్యంలో సోమవారం నాడు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎన్.డి. సి. సి. బి చైర్మన్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... ఈ అన్నదాన కార్యక్రమం పాల్గొనడం నాకు ఎంతో సంతోషంగా ఉందని గ్రామాలలో కుల మత వర్గ విభేదాలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఈ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాలాద్రి, మహేష్,పెంచలయ్య, శివ



మరియు మండల స్థాయి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇళ్ల పరిసరాల్లో పరిశుభ్రత అవసరం

### - వైద్యాధికారి గోపీనాథ్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత సీజన్లో ఇళ్ల పరిసరాల్లో పరిశుభ్రతను ప్రజలు పాటించాలని వైద్యాధికారి గోపీనాథ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీంతోపాటుగా ఇంట్లో వాడేటటువంటి నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవాలన్నారు. పరిశుభ్రతను పాటించుకుంటే జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. జ్వరం తోగిన వెంటనే వైద్యశాలకు వచ్చి వైద్యం చేయించుకోవాలని తెలిపారు. ప్రధానంగా దోమలు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు దోమతెరలను కూడా వాడితే చాలా ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి చిన్న చిన్న జాగ్రత్తలతో సీజనల్ వ్యాధులు దరి చేరవని అన్నారు.

## మర్రిపాడులో గణపతికి ప్రత్యేక పూజలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు సెంటర్లో ఏర్పాటు చేసిన గణనాథుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్లోని యువత దగ్గ రుండి పూజ ఏర్పాటును చేశారు. అనం తరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. వినాయక చవితి సందర్భంగా ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఉత్సవాలు బుధవారంతో ముగుస్తాయని ఉభయ కర్తలు కార్యనిర్వాకులు తెలిపారు. దీంతో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే మూడు రోజులు చేసి నిమజ్జనం కూడా పూర్తయ్యాయి. మరికొన్ని గ్రామాల్లో ఐదు రోజులు ఇంకొన్ని గ్రామాల్లో ఏడు నుండి తొమ్మిది రోజులు చేపడుతున్నారు. ఎనం దోలేని విధంగా విగ్రహాలు వద్ద పందరి భజనలు పలు సాంస్కృతి కార్యక్ర మాలు కూడా నిర్వహిస్తూ ఆనందంగా చవితి వేడుకలను జరుపుతున్నారు.

## ఆపదలో అవసరానికి రాని 108



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల పరిధిలోని ఇర్లపాడు గ్రామానికి చెందిన చింతలూరు వెంకటమ్మ చలి జ్వరంతో అనారోగ్యానికి మంగళవారం గురైంది. దీంతో అపస్మారక స్థితిలో పడిపోగా ఆమెను వైద్యశాలకు తరలించేందుకు గ్రామస్తులు శత విధాలుగా ప్రయత్నిస్తూ 108 వాహన యాజమాన్యానికి సమాచారం ఇవ్వగా కాల్ రిసీవ్ చేసుకుని డ్రైవర్ మీకు కాల్ చేస్తాడని చెప్పి గంట అయినా ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఉన్న వారిని ఆదుకునేందుకే ప్రభుత్వం 108 వాహనాన్ని ప్రవేశపెట్టారని ఉన్నత అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంత ప్రమాద బాధితులకు మెరుగైన సేవలు అందించేలా 108 యాజమాన్యానికి సలహాలు సూచనలు ఇచ్చి సత్వరమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# చుక్క నీరు లేక ఎండిన చెరువులు



**అనంతసాగరం (మేజర్ న్యూస్) :** అనంతసాగరం మండలంలోని పలు చెరువులు చుక్క నీరు లేక ఎండి మైదానాలను తలపిస్తున్నాయి. ఉత్తర కాలువ నీటి వనరుగా ఆత్మకూరు వరకు పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల పర్యవేక్షణలో సుమారు 17 చెరువులు ఉన్నాయి. మండలంలో ఉన్న పడమటి ఖమ్మంపాడు నల్లచెరువు, ఉప్పలపాడు,పాతాళపల్లి, ఇనగలూరు తదితర చెరువుల్లో నీటి జాడే కానరావడం లేదు. చెరువు ఆయకట్టు రైతులకు సాగునీరు లేక, మూగజీవాలు దాహార్తిని తీర్చుకునేందుకు గుక్కెడు నీళ్లు అవస్థలు ఎదుర్కొంటున్న పరిస్థితి. చెరువుల కింద రబీ సీజన్ సాగుకు రైతాంగం నీటి లభ్యత లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమశిల జలాశయంలో ప్రస్తుతం నీటి నిల్వ 48 టీఎంసీలు ఉన్నది. ప్రాజెక్టు నుండి ఎస్ కే ఎఫ్ ఎఫ్ కెనాల్ ద్వారా కండలేరు రిజర్వాయర్ కు 8000 వేల క్యూసెక్కులు, పవర్ ప్లాంట్ ద్వారా పెన్నా డెల్టాకు 550 క్యూసెక్కుల నీరు పంపిణీ అవుతోంది. జలాశయానికి రోజుకు సగటున 15 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం అన్ని అనుకూల పరిస్థితులు ఉంటున్న ఉత్తర కాలువ ద్వారా నీటిని ఎందుకు విడుదల చేయడం లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఉత్తర కాలువకు సోమశిల జలాలను విడుదల చేయాలని తద్వారా అన్ని చెరువులకు నీరు సమృద్ధిగా నింపుకునే అవకాశం ఉంటుందని చెరువు ఆయకట్టు రైతులు కోరుతున్నారు.



## 50 టీఎంసీల చేరువులో నీటిమట్టం

**అనంతసాగరం (మేజర్ న్యూస్) :** సోమశిల జలాశయంలో నీటిమట్టం 50 టీఎంసీలకు చేరువలో ఉంది. ప్రాజెక్టుకు రోజులో సగటున పదివేల క్యూసెక్కుల వరద నీరు గత రెండు వారాలుగా కొనసాగుతోంది. మంగళవారం సాయంత్రం సోమశిల కు 15,550 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నుండి కండలేరు రిజర్వాయర్ కు 8000, పవర్ ప్లాంట్ ద్వారా పెన్నా డెల్టాకు 550 క్యూసెక్కుల వరద నీరు విడుదలవుతోంది. జలాశయ లోతట్టున వరద రూపేనా ఇన్ఫ్లో మరో కొన్ని రోజులపాటు క్రమంగా వచ్చి చేరే అవకాశాలు ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఉత్తర కాలువ ద్వారా నీటి విడుదల చేపట్టాలని తద్వారా కెనాల్ క్రింద ఎండిపోయి ఉన్న చెరువులు జలకళ ను సంతరించుకుంటాయని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

నారాయణ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో

## ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్) :** నెల్లూరు రూరల్ చింతరెడ్డి పాలెం లోని నారాయణ మెడికల్ కళాశాలలో మానసిక వ్యాధుల విభాగం ఎన్ఎస్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.... ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు ఎగ్జామ్స్‌లో ఫెయిల్ అయిన ఆవేశంతో ఆర్థిక కారణాలతో భార్యాభర్తల గొడవలతో చిన్న చిన్న కారణాలతో ఎంతో విలువైన తమ జీవితాన్ని కోల్పోతున్నారు ఆయన బాధను వ్యక్తం చేశారు వారికి అవగాహన కల్పిస్తే చాలా వరకు నివారించవచ్చు అని ఆయన తెలిపా రు ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విశ్వకుమార్,నారాయణ హాస్పిటల్ మానసిక వైద్యాధిపతి డాక్టర్ ఆనంద్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రేణు మౌనిక తదితరులు మాట్లాడుతూ..మనం తిరుగుతున్న ప్రదేశాలలో దిగులుగా, బాధగా, మానసికంగా ఇబ్బందిగా ఉన్న వారిని పలకరించి వారితో మాట్లాడి వారికి ధైర్యాన్ని కల్పించాలని వారిని సైకాలజిస్ట్ డాక్టర్‌ని కలవాలని సూచనలు ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమం లో వైద్య కళాశాల విద్యార్థులు కళాశాల సిబ్బంది హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.






ఆక్రమణదారులకు

## అధికారులు హెచ్చరికలు

**అనంతసాగరం (మేజర్ న్యూస్) :** అనంతసాగరం మండలం బొమ్మ వరం చెరువులో సర్వేనెంబర్ 217 లో ఆక్రమణలు కొనసాగుతున్నాయి అన్న ఫిర్యాదు పై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. చెరువులో అక్రమంగా మట్టి త్రవ్వకాలు, కర్ర తుమ్మ చెట్ల నరికివేత, ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. పలుమార్లు హెచ్చరించిన కొందరు స్వార్థపరులు తీరు మార్చుకోవడం లేదని మండి పడ్డారు. చట్టపర చర్యలు ఎంతటి వారి పైన అయిన తీసుకునేందుకు వెనకాడమని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ.ఈ ఖాదర్, డిప్యూటీ తాసిల్దార్ గిరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25లక్షలు వితరణ

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** ప్రముఖ విజయ వాణి విద్యాసంస్థల అధినేత మహేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా మంత్రి రాం ప్రసాద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం విజయవాణి విద్యాసంస్థల అధినేత మహేష్ ముఖ్యమంత్రి సహాయనిధికి ఇరవై ఐదులక్షలు విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని మంత్రివర్యులు రాం ప్రసాద్ రెడ్డి,పుంగనూరు ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, చౌడేపల్లి మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి ,శ్రీరాం చినబాబు ఆధ్వర్యంలో మంత్రి వర్యులు నారా లోకేష్‌కు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శశి, హర్షా, గిరిరాజు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు టీచర్ వద్దు - ఉర్దూ టీచర్ కావాలి

**- ప్లకార్డులతో తల్లిదండ్రుల నిరసన**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దుర్గసముద్రం గ్రామపంచాయతీ, దాదేపల్లి జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల పని సర్దుబాటులో భాగంగా అదనంగా ఉన్న తెలుగు ఉపాధ్యాయుని ఉర్దూ మీడియంలో సాంఘిక శాస్త్రం భోధించమని పంపడం ఏమిటని తల్లిదండ్రులు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ మా పిల్లలు ఉర్దూ మీడియం చదవడానికి పాఠశాలకు పంపడం జరిగిందని అక్కడ తెలుగు మీడియంలో భోధించే ఉపాధ్యాయులు పనిచేస్తుంటే ఎలా అని వాపోయారు. ఈ సందర్భంగా తల్లి దండ్రులు ప్లకార్డులతో తెలుగు వద్దు ఉర్దూ కావాలని నినాదాలు చేశారు.

**మండల విద్యాశాఖ అధికారి వివరణ:** ఉపాధ్యాయుల పని సర్దుబాటులో భాగంగా తెలుగు మాధ్యమం లో భోధించే ఉపాధ్యాయున్ని దాదేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు పంపిన మాట వాస్తవమే అని,ఉపాధ్యాయుడు అక్కడ జాయిన్ అవ్వకనే తల్లిదండ్రులు ప్లకార్డులు ప్రదర్శించడం విధ్యావ్యవస్థను అవమానించడమే అని, ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకొని వెళ్ళామని,అక్కడి నుండి ఉత్తర్వులు వచ్చిన వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటామని ఎంఈఓ కేశవరెడ్డి తెల్పారు.



## కులం పేర దూషించారని స్టేషన్లో ఫిర్యాదు

**అనంతసాగరం (మేజర్ న్యూస్) :** అనంతసాగరం మండలం కచేరి దేవరాయపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసులు తమను కులం పేర కొందరు దూషించారని అనంతసాగరం పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. సోమవారం రాత్రి గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తుండగా కొందరు మా వాహనానికి ముందుగా మీరు వెళ్ళటం ఏమిటని కించపరిచేలా మాట్లాడుతూ, కులమెత్తి దూషించారని కాలనీవాసులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అన్యాయంగా తమను తిట్టిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎస్సై సూర్య ప్రకాష్ రెడ్డిని వివరణ కోరగా త్రాగిన మత్తులో వారు మాట్లాడినట్లు పూర్తి విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## వరద బాధితులకు అండగా జనసేన ఉంటుంది.



**ముత్తుకూరు,( మేజర్ న్యూస్) :** వరద బాధితులకు అండగా జనసేన ఉంటుందని సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు అన్నారు. మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల నుండి ఆర్థిక సాయం కోరుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈకార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోల అశోక్, దగ్గోల సుమన్, సందూరి శ్రీహరి, పల్లాల శ్రీను పల్లాల గాంధీ, పోలంగారి ఆంజనేయులు, కర్లపూడి రామయ్య, రంజిత్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి రూ.లక్ష విరాళం

**తడ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ (ఎపిఎస్‌డబ్ల్యూఆర్ ఈఐ ఎస్)లో పనిచేస్తున్న చిన్న ఉద్యోగస్తులు (అవుట్సోర్సింగ్) ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో కురిసిన భారీ వర్షాలు వల్ల జరుగుతున్న వరద బీభత్సం మమ్మల్ని ఎంతగానో కలచివేసింది మరియు చలించిపోయాం అని ఆంధ్ర ప్రదేశ్ గురుకుల పాఠశాల అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు జి.లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల దృష్ట్యా, మా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎస్ డబ్ల్యు ఆర్ ఓ ఎస్ఈఏ) ఆంధ్ర ప్రదేశ్ తరపున ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. లక్ష విరాళంగా చంద్రబాబుకి అందించడం మాకు సంతోషంగా ఉందని, తెలిపారు. ఈ సహకారం వరద బాధితులకు కొంత ఉపశమనాన్ని అందజేస్తుందని, వరదల వల్ల ప్రభావితమైన వారి కోలుకోవడం,పునర్నిర్మాణ ప్రయత్నాలలో మా చిన్న సహకారం సహాయపడుతుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోజి.లక్ష్మి నారాయణ, రాష్ట్ర అధ్యక్షులు పి.వెంకటా కడప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డి.ప్రవీణ్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.వంశీ కృష్ణ, స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ఎమ్.రామ్ మూర్తి నాయక్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు డిఎంహెచ్ఓ ఆర్థిక సాయం

**తిరుపతి, మేజర్ న్యూస్:** విజయవాడ వరద బాధితులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి తన వంతు సాయంగా తనజీతం నుండి రూ. 25 వేలు చెక్కును మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదలకు విజయవాడ ప్రజలు అన్ని విధాల నష్టపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. తీవ్రంగా నష్టపోయిన విజయవాడ ప్రజలకు తన వంతు సహాయంగా జీతం నుంచి రూ.25వేల రూపాయలు అందించడం జరిగింది అన్నారు. ఈ మేరకు కలెక్టర్ కు చెక్కును అందజేసినట్లు డాక్టర్ తెలిపారు.

## పేదలకు నిత్యావసరాలు పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం గూడూరు సొసైటీ , మఠం వీధిలోని ఎఆర్ రోటరీ భవనంలో హెల్ఫేజి కార్యక్రమం నిర్వహించారు. 26 మంది పేదవృద్ధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి జిజి నాయుడు, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ రోటేరియన్ బి.దశరథరామిరెడ్డి, రోటేరియన్ మయూ రి శ్యామ్ సుందర్ రావు, రోటేరియన్స్ కిరణ్ చక్రవర్తి, రవీంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, రాంప్ర సాద్, రవికుమార్, బలరాం రెడ్డి పాల్గొన్నారు.




## మిక్సిడ్ కాలనీలో పౌష్టికాహార దినోత్సవం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** పౌష్టికాహారంతో ఆరోగ్యవంతమైన పిల్లలు జన్మిస్తారని ఎసిడిపిఓ జ్యోతి కిరణ్ పేర్కొన్నారు. మంగళవారం చిల్లకూరు పరిధిలోని మిక్సిడ్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహార లోపం పిల్లలపై ప్రభావం చూపుతందన్నారు. దీనికతోడు రక్తహీనతతో పిల్లలు అనారోగ్యంతో పుట్టే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు ప్రభుత్వం బలవర్ధకమైన ఆహారం అంగన్‌వాడీల ద్వార అందిస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఆడపిల్లలకు చదువు ముఖ్యమని ఆడపిల్లలను చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అలేఖ్య, ఇందిర, పెంచలమ్మ, సుజాత, ప్రసన్న, కమల సూపరవైజర్ రేణుకణమ్మ ఎంఎల్‌పిహెచ్ లక్ష్మి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం రూ.10,000 ఆర్థిక సాయం

**కుప్పం, మేజర్ న్యూస్:** విజయవాడలో ఇటీవల జరిగినటువంటి వరద బాధితుల కోసం కుప్పం పురపాలక సంఘం చెందిన 5 వార్డ్ తంబిగాని పల్లి మహిళా సంఘాల వారు వరద బాధితుల కోసం రూ 10,000 ఆర్థిక సాయం చెక్కును కమిషనర్‌కి అందించారు. కమిషనర్ మహిళా సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందించినటువంటి మహిళా సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ, ఆర్థిక సహాయం చేయడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## శుభ్ దిన్ భోజనంకి మంచి స్పందన



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలం లోని డీఎం పురం పంచాయతీలో ఉన్న డీ.ఎం.పురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుభ దిన్ భోజనం ఏర్పాటుకు దాతలు నుండి విశేష స్పందన వస్తోందని ప్రధానోపాధ్యాయులు కేశవులు తెలిపారు. మంగళవారం మిట్ట కండ్రిగకు చెందిన ఎన్ఆర్ఐ శేషాద్రి పూర్వ విద్యార్థి 153 మంది విద్యార్థులకు వడ, పాయసం, అరటి పండు అందించారు. ప్రభుత్వ విద్యాలయాల్లో దాతల ద్వారా ఒక విద్యాసంవత్సరంలో 100 రోజుల తిథి భోజనం,స్నాక్స్ అందించే కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిందన్నారు.ఆగస్టు నెలలో ముగ్గురు సుధాకర్ రిటైర్డ్ టీచర్, త్యాగ రాజు, ఎస్.ఆర్ పురం మెడతాటి కుమార్ దాతలు అందించగా సెప్టెంబర్ లో ఇప్పటికే ఇద్దరు అందించారని ఆయన తెలిపారు.విద్యాలయాల్లో పేద విద్యార్థులకు పౌష్టికరమైన అల్పాహారం అందించడానికి హెచ్ఎంను కలిసి సహకరించాలని విన్నవించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిత, సరస్వతి, మాలతి, సుమతీ, తిరుమల రాజు,డిల్లి బాబు, చిన్నయ్య చెట్టి,రంజిత్ కుమార్, రాములు వైస్ చైర్మన్ సంధ్యశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు 80% సబ్సిడీతో ఉలవలు పంపిణీకి సిద్ధం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండంలో ఉన్న రైతులకు 80% సబ్సిడీతో ఉలవలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారిని హేమలత తెలిపారు. కార్వేటి నగరం మండ లంలో ఉన్న డి.ఎం.పురం, కొటర్వేడు, గోపి శెట్టిపల్లి రైతు సేవ కేంద్రాలు ఆమె తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉలవ విత్తనాలు 80% రాయితీతో అందుబాటులో ఉన్నాయి, 10 కేజీల బ్యాగు పూర్తి ధర 174 రూపాయలు మాత్రమే, కావాల్సిన రైతులు త్వరగా మీ రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని ఆమె రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# చేతివృత్తులతో కుటుంబాలకు ఆర్థిక భరోసా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేడు సమాజంలో ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయని, ఈ నేపథ్యంలో ప్రతి మహిళ చేతివృత్తులతో కుటుంబాలకు ఆర్థికాభివృద్ధి సాధించి కుటుంబాలకు బాసటగా నిలవాలని రాస్ మహిళా పొదుపు సంఘాల సంచాలకులు వి నాగరాజ్ పిలుపునిచ్చారు. రాష్ట్రీయ సేవా సమితి జన్ శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో మంగళవారం నగర పరిధిలోని కొర్లగుంట రాస్ క్లస్టర్ కార్యాలయంలో మహిళలకు 4 నెలల ఉచిత టైలరింగ్ శిక్షణను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాస్ పొదుపు సంఘాల సంచాలకులు వి నాగరాజు హాజరై ఉచిత టైలరింగ్ శిక్షణను ప్రారంభించి మాట్లాడారు. మహిళలు చేతి వృత్తుల్లో శిక్షణ తీసుకుని కుటుంబాలకు ఆర్థిక రక్షణ కవచంలా నిలవాలని కోరారు. మహిళలు చేతివృత్తులు నేర్చుకుని బ్యాంకు ద్వారా రుణాలను పొంది చిన్న చిన్న యూనిట్లు స్థాపించే స్థాయికి చేరుకోవాలన్నారు. పొదుపు అప్పులకే పరిమితం కాకుండా పిల్లలను బాగా చదివించి నైతిక విలువలు, సంస్కృతి, సాంప్రదాయాలనుపై అవగాహన కల్పించాలని మహిళలను కోరారు. రాస్ జన్ శిక్షణ్ సంస్థాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు చేతి వృతులు నేర్చుకుని, పొదుపు సంఘాలలో చేరి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం ఉచిత టైలరింగ్ శిక్షణలో మహిళలకు ముడి సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగేశ్వరరావు, రామాంజులు, ధర్మారెడ్డి, నాగవేణి, 50 మంది మహిళలు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించండి

### - మున్సిపల్ కమిషనరు వి.శ్రీనివాసరావు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలో ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులకు మున్సిపల్ కమిషనరు వి.శ్రీనివాసరావు సూచించారు.కుప్పం పురపాలక సంఘం పరిధిలోని 5వ వార్డు తంబిగానిపల్లి, గుల్లేపల్లి నందు కుప్పం మునిసిపల్ కమిషనరు వి.శ్రీనివాస రావు ఆద్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ప్రజల నుండి వివిధ రకాల సమస్యలు విద్యుత్ పోల్స్, రోడ్లు, డ్రైన్లు, పెన్షన్, హౌసింగ్ స్కీంకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు. ముఖ్యంగా రేషన్ కార్డులు స్ప్రిటింగ్, హౌసింగ్ సంబంధించిన పిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని తెలియజేసారు. స్వీకరించిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారులకు అక్కడికక్కడే ఎండార్స్ మెంట్ జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సెల్వరాజ్, మునిసిపాలిటీ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కౌన్సిలర్ జాకీర్, తెదేపా నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పురపాలక సంఘం సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేస్తే అడ్డుకుంటాం



**గూడూరు, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు పరంను వ్యతిరేకిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. మంగళవారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ లో సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కావాలనే ఉత్పత్తి తగ్గించి కేంద్ర బిజెపి విశాఖ స్టీల్ను నష్టాల్లోకి నెట్టి ప్రైవేటుకు అప్పగించాలని కుట్ర చేస్తున్నదని వారు ఆరోపించారు. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖ స్టీల్ ప్లాంట్ ను, కేంద్ర మంత్రి కుమార్ స్వామి, సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మలు, స్టీల్ ప్లాంట్‌ను సందర్శించి స్టీల్ ప్లాంట్ దేశంలోనే అత్యున్నతమైనదని అన్నారని వారు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ను సమర్థవంతంగా నడపడానికి ఎటువంటి చర్యలు చేపట్టుకుపోగా ప్లాంటును నాశనం చేయడానికి అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేస్తుందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను పూర్తి సామర్థ్యంతో నడిపించడానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని, అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు పి శ్రీనివాసులు, సిఐటియు సీనియర్ నాయకులు టి వెంకటరామిరెడ్డి, బివి రమణయ్య, ఎస్ సురేష్, పుట్టా శంకరయ్య, కె డేవిడ్, కె సుబ్రహ్మణ్యం, సిహెచ్ చిరంజీవి, సిహెచ్ చంద్రశేఖర్, అడపాల ప్రసాద్, ఆర్ శ్రీనివాసులు, గుర్రం రమణయ్య, జి మధు, సేలం శేఖరా చారి, అడపాల ప్రసాద్, బి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.లక్ష విరాళం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విజయవాడ వరర బాధితుల సయహార్థం కొట్టే బ్రదర్స్ లక్ష 116 రూపాయలను ఇచ్చారు. విరాళం చెక్కును మంగళవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు ఆయన నివాసంలో కొట్టే బ్రదర్స్ రాజగోపాల్, భాస్కర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలు మేరకు దాతలు ముందుకు వచ్చి వరద బాధితులకు అండగా నిలిచేందుకు విరివిగా విరాళాలు అందించాలని కోరారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కును అందజేస్తానని, తెలియజేసి దాతలను అభినందించారు.



## టీటీడీ ఎంప్లాయిస్ కాలనీలో వినాయక చవితి సంబరాలు

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని ఎంఆర్‌పల్లి టీటీడీ ఎంప్లాయిస్ కాలనీలో ఘనంగా వినాయక చవితి సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మోహన్, బిజెపి నాయ కులు జల్లి మధుసూదన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ వినా యక చవితి సంబరాల్లో ఎస్‌కేవిటూ వీలర్స్ ఫైనాన్స్ అధినేత సురేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన లడ్డు వేలంపాటలో చంద్ర కీర్తి రెడ్డి రాజ్యలక్ష్మి దంపతులు లడ్డును పదివేల అయిదు వందల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది.









# నేడు దొరసానమ్మ గంధ మహోత్సవం

**భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి : దర్గా ఈవో హుస్సేన్**

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ :** ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి 251 వ ఉరుసు గంధ మహోత్సవంలో భాగంగా బుధవారం రాత్రి అమ్మవారి (దొరసానమ్మ) గంధ మహోత్సవము జరుగుతుందని వక్ఫ బోర్డ్ దర్గా ఈవో షేక్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు ఈనెల 11వ తేదీ బుధవారం రాత్రి మహల్ నుండి గంధం బయలుదేరుతుందని తెలిపారు అలాగే 12వ తేదీ చిరాగా (దీపారాధన) జరుగుతుందని 13వ తేదీన తహలీల్ ఫాతేహా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు దొరసానమ్మ గంధ మహోత్సవం సందర్భంగా యాత్రికుల భక్తులసౌకర్యార్థం దర్గా ఆవరణలో ప్రత్యేకంగా శ్యామ్యానాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అలాగే భక్తులకు ఉచిత మినరల్ వాటర్ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు గంధోత్స వానికి వచ్చే భక్తులకు ప్రతి ఒక్కరికి గంధం అందేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు భక్తులకు ఎలాంటి తోపులాటలు జరగకుండా ముందస్తుగా దర్గా వద్ద దర్గా దర్శనార్థం బారికేడ్ల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ హజరత్ అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరుకున్నట్లు దర్గా ఈవో హుస్సేన్ తెలిపారు.

## వైభవంగా గణనాధుని నిమజ్జనం

**జలదంకి, మేజర్ న్యూస్:** గణేష్ శుభయాత్రతో జలదంకి మండలం క్రిష్ణాపాడు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఊరంతా నిమజ్జనోత్సవ సందడి నెలకొంది. స్థానికంగా భక్తులు, గ్రామ పెద్దలు యువకులు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనడంతో మంగళవారం ఉదయం గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో సందడి వాతావరణ నెలకొంది. గణేశుడి శోభాయయాత్రలో క్రిష్ణపాడు యూత్ సభ్యులు, ఉత్సవ కమిటీ సమితి సభ్యులతో పాటు గ్రామ యువకులు నృత్యం చేస్తూ స్థానికులకు ఉత్సాహపరిచారు. సోమవారం రాత్రి గ్రామంలోని గణనాథుని ప్రతిమ ఊరేగింపులో పాల్గొనడంతో పిల్లలు పెద్దగా కేరింతలతో ఉత్సాహంతో గ్రామ ప్రజలందరినీ ఆకట్టుకున్నాయి. వాసుపల్లి భాస్కర్ రెడ్డి సొంత ఖర్చులతో గణేషుని విగ్రహన్ని ఏర్పాటుచేయడం చాలా ఆనందంగా ఉందని క్రిష్ణపాడు యూత్ సభ్యులు తెలిపారు. గ్రామస్తులతో కలిసి మూడు ట్రాక్టర్లతో గణేషుని నిమజ్జనం తుమ్మలపెంట లోని కొత్తసత్రం సముద్ర తీరంలో శోభాయాత్ర నిమజ్జనంతో పూర్తి చేశారు. నిమజ్జనానికి వెళ్లిన గ్రామస్తులకు పులిహోర, దద్దోజనం నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డాకా గోపాల్ రెడ్డి, వాసుపల్లి పద్మనాభరెడ్డి, వాసుపల్లి భాస్కర్ రెడ్డి, పాలవల్లి విజయభాస్కర్ రెడ్డి, బడే రామిరెడ్డి, వాకా వెంకటేశ్వర్లు రెడ్డి, శ్రీకృష్ణ ఆశ్రమ దైవ కార్య నిర్వాహకులు ద్రోణాదుల పెంచల్ రెడ్డి, క్రిష్ణపాడు యూత్ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా బాల గణేష్ నిమజ్జనం వేడుకలు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని హైస్కూల్ వీధిలో బాల గణేష్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా తెలుగు పాఠశాల వద్ద తాత్కాలిక ఘననాధడు విగ్రహం ఏర్పాటు చేశారు. మొదటి రోజు పూజలు, నైవేద్యాలు, కుడుములు ఉండ్రాళ్ళు, సమర్పించారు. 2,వ రోజు బాల గణేష్ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం, భారీ అన్నదానంనిర్వహించారు. అనంతరం వైభవంగా ఉట్టి మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. 3,వ రోజు గణనాథుడి చేతిలో ఉన్న లడ్డును వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో ముప్పూరు వినయ్,అనే యువకుడు 52 వేలకు లడ్డును దక్కించుకున్నాడు. అనంతరం మేల తాళాలతో గణేశుని వాడ వాడల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం యువకుల కేరింతల మధ్య బై బై గణేశా అంటూ బాల ఘననాధుడును నిమజ్జోత్సవంవానికి తరలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సైదులు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా ఉట్టి మహోత్సవం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ :** వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలోని గ్రామాల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాల వద్ద ఉట్టి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు మండల కేంద్రమైన ఏఎస్పేటలోని బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన గణనాధుని విగ్రహం వద్ద ఉట్టి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యువత అధిక సంఖ్యలో పాల్గొని ఉట్టిని కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు అలాగే మండలంలోని పలు విగ్రహాల వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## శివాజీ సెంటర్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా ఉట్టి మహోత్సవం



**నెల్లూరు (సిటీ), మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరంలోని శివాజీ సెంటర్ మిత్ర మండలి ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ఏబీవీపీ పూర్వ విద్యార్థులు గత 40 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు ఈ సంవత్సరం ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు సురేంద్ర రెడ్డి ఉట్టి మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు పిట్టి సత్య నాగేశ్వరరావు, కె.వి సుబ్రమణ్యం, బి ఎస్ రంగరాజన్, విశ్వహిందూ పరిషత్ నాయకులు, బీజేవైయం నాయకులు అశోక్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పాత జడ్పీ సెంటర్ లో అన్నదానం



**నెల్లూరు (జడ్పీ), మేజర్ న్యూస్ :** స్థానిక పాత జడ్పీ కార్యాలయ సెంటర్ నందు (లీలా మహల్, ఝాన్సీ రాణి సెంటర్ ) గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర బీజేపీ నాయకులు పిట్టి. సురేంద్ర రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు వంశీకృష్ణ రెడ్డిల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం జరిగింది. వందలాది మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన మధుసూదన్ రావు, లఖన్ సింగ్, యాకసిరి ఫణిరాజు, శివారెడ్డి, ఏబీవీపీ, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ :** ఏ ఎస్ పేట మండలంలోని చిరమణ గ్రామంలోని సచివాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి శ్రీనివాసులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు అలాగే సిబ్బంది హాజరును పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది గ్రామ పారిశుధ్యనికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు గ్రామంలో ఎక్కడ మురికి నీరు ప్రవహించకుండా పరిశుభ్రత పాటించాలని దోమల నివారణకు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అలాగే తాగునీరు సరఫరా పట్ల తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు ప్రతి 15 రోజులకు ఒకసారి మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు షరీఫ్ ప్రతాప్ వీఆర్వో నరేష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## షిఫ్టుల వారీగా నిమజ్జనం ప్రదేశాల్లో పారిశుద్ధ్య నిర్వహణ

**- ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య**



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్):** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్వర్ణాల చెరువు గణేష్ ఘాట్, పెన్నా నది తిక్కన ఘాట్ ల వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా వంద మంది పారిశుధ్య కార్మికులను మూడు షిఫ్టులలో నియమించి నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య తెలియజేసారు. నిమజ్జనం ఘాట్ ల వద్ద జరుగుతున్న పారిశుధ్య పనులను మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ విజయవాడ వరద సహాయక చర్యల్లో నెల్లూరు నగర పాలక సంస్థ నుంచి 325 మంది కార్మికులు ప్రత్యక్షంగా పాల్గొని సేవలందిస్తున్నారని తెలిపారు. నగరంలో పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రత్యామ్నాయంగా 300 మంది తాత్కాలిక ప్రయివేటు సిబ్బందిని మరో నాలుగు రోజుల సేవల కోసం నియమించుకున్నామని ఆయన తెలియజేశారు. అదేవిధంగా నిమజ్జనం ఘాట్ ల వద్ద పూలు, అరటి ఆకులు, ఇతర వ్యర్థాలు వేయకుండా భక్తులంతా సహకరించాలని ఈ సందర్భంగా డాక్టర్ సూచించారు.

## టిడిపి నేత లోకేష్ నాయుడు ని పరామర్శించిన చేవూరు



**జలదంకి, మేజర్ న్యూస్ :** తిమ్మసముద్రం గ్రామ టిడిపి నేత దివి లోకేష్ నాయుడు ని జలదంకి మండల టిడిపి నాయకులు చేవూరి జనార్దన్ రెడ్డి పరామర్శించారు. మంగళవారం తిమ్మసముద్రం గ్రామంలోని లోకేష్ నివాసానికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఇటీవల కేశవరం గ్రామానికి వెళ్లి బైక్ పై తిరిగి వస్తున్న సమయంలో లోకేష్ ని హతమార్చాలని ఉద్దేశంతో మారణాయుధాలతో దారి కాచి లోకేష్ కళ్ళల్లో కారం చల్లి దాడి చేశారని తెలిపారు. లోకేష్ కి తీవ్ర గాయాలు కావడంతో కావలి ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స చెయించామని తెలిపారు. ఇళ్ల స్థలాల వివాదం కోర్టులో నడుస్తుందని కక్ష పెంచుకుని ఎలాగైనా లోకేష్ ని హతమార్చాలనే ఉద్దేశంతోనే దాడి చేశారని లోకేష్ కుటుంబ సభ్యులు జనార్దన్ రెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవరం మాజీ సర్పంచ్ గద్దె బ్రహ్మయ్య యాదవ్, టిడిపి మండల ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్ నాయుడు, కాసు మహేశ్వర రావు, అమావాస్య మావిన్, మేకల శ్రీనివాసులు, గుర్రాలుర్ రాజేష్, మోర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## తీరం దాటిన వాయుగుండం

**నెల్లూరు (జడ్పీ), మేజర్ న్యూస్ :** వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తీరం దాటినట్లు ఐఎండి (భారత వాతావరణ శాఖ) వెల్లడించింది. ప్రస్తుతానికి పూరీకి వాయువ్య దిశగా పయనిస్తుందని దీని ప్రభావం రాత్రి 7:30 వరకు కొనసాగుతుందని ఐఎండి తెలిపింది. చత్తీస్ ఘడ్ దిశగా పయనించి క్రమంగా బలహీన పడుతుందని,ఈ తీవ్ర వాయుగుండం ప్రభావం వల్ల ఒడిస్సాలోని కొన్ని జిల్లాల తో పాటు ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి.